**విశ్వసేన వాయిస్, దిన పత్రిక**

లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల, నియోజకవర్గాల మరియు మండల వారిగా రిపోర్టర్లు కావలెను ఫోన్ నంబర్:

9440701703

అను దినం - జనం వాయిస్

https://www.viswasenavoice.com

# విశ్వసేన వాయిస్

VISWASENA VOICE TELUGU DAILY

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 335 | ఆదివారం 06 - 04 - 2025 | ఎడిటర్ : ఎం రవీందర్ | సెల్ : 9440701703 | పేజీలు : 06 | వెల : 04

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05,** న్యూఢిల్లీ: శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

## మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

- విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు
- ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి





**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, అమరావతి:** మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో

2

## అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

- ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05,** హైదరాబాద్: తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

- పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, హైదరాబాద్:** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు

## హెచ్ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

- సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ
- విపక్ష నేత కేసీఆర్ గైర్హాజరు



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05,** హైదరాబాద్: హెచ్ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

మొదటిపేజీ తరువాయి

చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

మొదటిపేజీ తరువాయి

పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్ఆర్సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

మొదటిపేజీ తరువాయి

చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరిపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విభేదాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

మార్పు రావాలని సిఎం కోరారు.దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు.ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రైయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడించారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తి పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు- ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం. ఏటూరు-మొగులూరు కాజ్‌వే నిర్మాణానికి రూ.2కోట్లు- మంజూరు చేస్తాం. సుబాబుల్ రైతులకు న్యాయం చేస్తాం. తెదేపా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేసిన వారందర్నీ గౌరవించి ముందుకు తీసుకెళ్తాం. విశాఖ స్టీల్ ఎలాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నాం. రైల్వే జోన్‌ను సాధించాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నాం. పీ-4 ద్వారా మరిన్ని కార్యక్రమాలు సాధిస్తాం అని చంద్రబాబు తెలిపారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



# అమరుడు కామ్రేడ్ పాషన్న స్మారక స్థూపా ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, ఇల్లందు:** ఏప్రిల్ 15న కొత్తపేటలో జరుగు ఐ ఎఫ్ టి యు జాతీయ ప్రధానకార్యదర్శి, టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ పాషన్న స్మారక స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఇల్లెందు మండల పరిధిలోని రామ్మోహన, ఉషా, కళ్యాణి, రామచంద్ర టైల్స్ ఫ్యాక్టరీలలో కరపత్రాలు ఆవిష్కరించి, జనరల్ బాడీలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ కామ్రేడ్ పాషన్న జీవితాంతం కార్మికుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. ముఖ్యంగా పెంకు పరిశ్రమల కార్మికులకు చట్టబద్ధ వేతనాలు, పిఎఫ్, పండుగ సెలవులు, గ్రాడ్యుటీ, బోనస్ తదితర సౌకర్యాల కొరకు నాలుగుదశాబ్దాల క్రితం యూనియన్ ను స్థాపించి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించారని అన్నారు. కార్మిక పక్షపాతిక నిజాయితీగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. కామ్రేడ్ పాషన్న ది24.9.2020న అమరత్వం పొందారని అన్నారు. కామ్రేడ్ పాషన్న స్మారకార్థం మైబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో నిర్మాణం చేసిన స్మారక స్థూపాన్ని ఏప్రిల్ 15న ఆవిష్కరించడం జరుగుతున్నందున టైల్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి శివారపు శ్రీధర్, ఐ ఎఫ్ టి యు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, మైబాద్ జిల్లా నాయకులు భూక్యా రాము, టైల్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం




**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, పాల్వంచ:** స్థానిక మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో శనివారం నాడు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక సందర్భంగా విద్యార్థుల ఆనందం, భావోద్వేగం మిళితమైన అపురూప క్షణాలను అందరూ ఆస్వాదించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎదురు అయ్యే ప్రతి సవాలను అవకాశంగా మార్చుకొని తమ కల లను నిజం చేసుకోవాలని, తమకున్న క్రమశిక్షణ ధైర్యం సమర్థత విజయానికి మార్గదర్శకాలు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకుంటూ ఈ పాఠశాలలో పొందిన జ్ఞానం తమకు భవిష్యత్తులో మార్గ నిర్దేశం చేస్తుందని ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎప్పటికీ గుర్తుండి పోతుందని,ఈ పాఠశాలతో ఏర్పడిన అనుబంధం, పొందిన విద్య విలువలు ఆటలు పరీక్షల ఒత్తిళ్లు టీచర్ల శిక్షలు మరచిపోలేని మధురస్మృతులు గా మిగిలిపోతాయని భవిష్యత్తుకు బలమైన పునాదులు అవుతాయని భావోద్వేగంతో తెలియజేసినారు. ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి... పాట ప్రదర్శన ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురి చేసింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, తిరుమలాయపాలెం:** విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ అన్నారు. తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం గౌతమి కాన్సెప్ట్ పాఠశాలలో 13వ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. పిల్లల ఆటపాటలతో పిల్లలు నృత్యాలు తో గౌతమి కాన్సెప్ట్ పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఘనంగా అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులు గౌతమి కాన్సెప్ట్ పాఠశాలలో మా పిల్లలు చదివినందుకు చాలా సంతోషంగా ఉందని తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు ఎంపీడీవో సిలార్ సాహెబ్, మాజీ జడ్పీటీసీ బెల్లం శ్రీను, గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ కాంపాటి బాబురావు ప్రమీల దంపతులు, కరస్పాండెంట్ ఊడుగు ఉపేందర్, ప్రిన్సిపల్ ఊడుగు అప్పారావు, ఉపాధ్యాయులు కవిత, మౌనిక, నాగమణి, పిల్లల తల్లిదండ్రులు పిండిప్రోలు చుట్టుపక్క ఉన్న గ్రామాల ప్రజలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై చేస్తున్న దాడులను ఖండిస్తూ ఇందిరాపార్క్ ధర్నాని జయప్రదం చేయండి




**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, కొత్తగూడెం:** ఆపరేషన్ కగార్ పేరిట మధ్యభారతంలో ఆదివాసి ప్రజలపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడులను బూటకపు ఎన్కౌంటర్లను ఖండించాలని కోరుతూ రాజకీయ పార్టీలు ప్రజలు ప్రజా సంఘాలు మేధావులు ఆలోచనపరులు ముందుకు రావాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నాలు జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని స్థానిక ఐ ఎఫ్ టి యు కార్యాలయం నందు జరిగిన పోస్టర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ అడవిని అడవిలోని సహజ సంపదను రక్షించుకునేందుకు సాగిస్తున్న ఆదివాసీల వీరోచిత పోరాటంపై ప్రభుత్వాలు క్రూర మరణకాండను కొనసాగిస్తున్నాయని వారన్నారు. అడవిని అడవిలోని సహజ సంపదలను రక్షించుకునేందుకు వారు కృషి చేస్తుంటే కార్పొరేట్ సంస్థల కోసం కార్పొరేట్ మనుషులకు అప్పజెప్పడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో కొత్త చట్టాలను తీసుకొచ్చి ఆదివాసీలను హతమార్చి ఆదివాసి సంపదను ఆదివాసి హక్కులను కాల రాయడం కోసం కుట్రలు చేస్తుందని అందులో భాగంగానే అడవిలో ఆదివాసీలను నక్సలైట్లని బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుంది. మరోపక్క ఆదివాసి ప్రజల గురించి మాట్లాడిన వారిపై అర్బన్ నక్సలైట్ల పేరుతో ఊపా కేసులు, పిడి కేసులు, రాజద్రోహం కేసులు ప్రయోగం చేస్తా ఉంది. ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తా ఉంది బిజెపి ప్రభుత్వం తోడుకి రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రంతో చేతులు కలిపి ప్రశ్నించే గొంతుకులని అణిచివేస్తా ఉంది. ఈ బూటకపు హత్యలను ఖండిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఈనెల 8న ఇందిరాపార్కు వద్ద మహా ప్రజా ధర్నాల నిర్వహిస్తాఉంది. దీనికి ప్రజలు ప్రజాస్వామిక వాదులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్, కోశాధికారి మోత్కూరి మల్లికార్జునరావు నాయకులు వి సురేష్, నరేష్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రణయ్, నాయకులు కిరణ్, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్
విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY

# దేశానికి వన్నె తెచ్చిన ఆదర్శ నాయకులు బాబు జగజ్జీవన్ రామ్



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, ఖమ్మం:** భారత దేశం చరిత్రలో మొదటగా ఒక దళిత వర్గం నుండి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవి ను అలంకరించి ప్రపంచ దేశాల లో భారత దేశానికి మంచి పేరు తెచ్చిన బాబు జగజ్జీవన్ రామ్ ఈ తరానికి ఆదర్శ ప్రాయుడని పి ఆర్ టీ యూ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, టి పి సి సి అధికార ప్రతినిధి శ్రీ గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి అన్నారు. బై పాస్ రోడ్డు వద్ద ఉన్న బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులు అర్పించి మాట్లాడుతూ వారి జయంతుత్సవం ఖమ్మం లో జరుపు కోవడం వ్యక్తిగతంగా తనకు సంతోషాన్ని కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్తినేని సురేష్, గౌరవాధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు, మహిళ అధ్యక్షులు శిరీష, ఎస్ కె సొందు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దుబాకుల శ్రీనివాసరావు, డి వి రామన్, డేనియల్, బి.వీరేంద్ర, విష్ణు, కాట్రగడ్డ చంద్ర శేఖర్, మహబూబ్ నగర్ జిల్లా బాధ్యులు శ్యామ్, భూపతి సింగ్ మరియు హర్ష వర్ధన్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ జమ్మిబండ క్యాంపస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు




**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, ఖమ్మం:** నారాయణ జమ్మిబండ క్యాంపస్ లో ప్రిన్సిపాల్ రేఖ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు అంబరాన్నంటాయి. ఈ వేడుకలో చాంప్స్ విద్యార్థులకు మరియు కిడ్స్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏజీఎం రాంకీ విచ్చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చిన్ననాటి నుండే పిల్లలకు ఇలాంటి వేడుకల వల్ల సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ క్రాంతి కుమార్, హెచ్ ఆర్ సతీష్, హై స్కూల్ కో ఆర్డినేటర్ ప్రవీణ్, చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద, కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ, ఏ డి షరీఫ్, చాంప్స్ వీపీ అష్రఫ్, కిడ్స్ వీపీ అనూష, ఏఓ నరసింహారావు, తల్లితండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా కమిటీ బహిరంగ లేఖ



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, ఖమ్మం:** ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకనపల్లి మస్తాన్ మాట్లాడుతూ నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన చేయబోతున్నారు. విద్యారంగ సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ విడుదల కాక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అదే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జనరల్ యూనివర్సిటీ మరియు మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని, అద్దె భవనాలలో నడుపుతున్న హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల పోస్టులు, లెక్చరర్స్ పోస్టులు,ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలని, ఎస్ సి యు యూనివర్సిటీలో భూముల వేలంను మానుకోవాలి అదే విధంగా ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ, రిజిస్టర్ ఇచ్చిన నియంతృత్వ సర్క్యులర్ ను వెనక్కి తీసుకోవాలని, వచ్చే విద్య సంవత్సరానికి శ్రీచైతన్య, నారాయణ, ఎస్ ఆర్ కార్పొరేట్ విద్యాసంస్థలలో అడ్మిషన్ల ప్రక్రియను నిలిపివేయాలని, ప్రైవేటు పాఠశాలల,క ళాశాలలో ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల పై చర్యలు తీసుకోవాలి వాటి గుర్తింపు రద్దు చేయాలని, విద్యారంగంలో నెలకొన్న విద్యారంగ సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించని యెడల నేడు ముఖ్యమంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పర్యటనకు వస్తున్న నేపథ్యంలో పి డి ఎస్ యు మీ ముందు పెట్టిన సమస్యల పై మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో అడ్డుకుంటామని హెచ్చరిస్తున్నాము.

# జార్జిరెడ్డి అమరత్వ యాదిలో సంస్మరణ సభలు








**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05, హైదరాబాద్:** ఇండియన్ లెజెండరీ లీడర్, యువ మేధావి, ఉస్మానియా యూనివర్సిటీ అరుణ తార జార్జిరెడ్డి అమరత్వ యాదిలో ఏప్రిల్ 05 నుండి 15 వరకు జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంస్మరణ సభలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి , రాష్ట్ర సహాయ కార్యదర్శి మందా సురేష్ లు తెలిపారు. శనివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో జార్జిరెడ్డి పి.డి ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఓయూలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ దివంగత విద్యార్థి నేత జార్జి రెడ్డి అమరత్వ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ విద్యా సంస్థలు సమస్యలకు నిలయాలుగా మారాయని అన్నారు. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ అనుకూల చర్యలు అమలు చేస్తున్నారని అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం సిలబస్ లలో భగత్ సింగ్ లాంటి జాతీయోద్యమ నేతల పేర్లను జాతీయ స్థాయిలో తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జార్జి రెడ్డి సామాజిక వివక్షలు, సాంస్కృతిక ఆధిపత్యాలు రద్దు కావాలని పోరాడారని గుర్తు చేశారు. జార్జి రెడ్డి, జంపాల, అమరవీరుల స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపనకు,ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 05 నుండి 15 వరకు జార్జిరెడ్డి అమరత్వ యాదిలో సంస్మరణ సభలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంస్మరణ సభలు ముగింపుగా ఏప్రిల్ 15 న ఉస్మానియా యూనివర్సిటీ లో రాష్ట్ర స్థాయి సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జార్జి రెడ్డి అభిమానులు, ప్రగతిశీల ఉద్యమ శ్రేణులు, శక్తులు, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోరుకునే పౌర సమాజం ఈ సంస్మరణ సభలలో, నివాళులు కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్ లో జార్జి రెడ్డి పి. డి.ఎస్.యూ ఓయూ ప్రధాన కార్యదర్శి రుక్మత్ పాషా, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎం.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్.అంజి, సహాయ కార్యదర్శి కోటేశ్వర్, జార్జి రెడ్డి పి. డి.ఎస్.యూ ఓయూ నాయకులు సతీష్, సంతోష్, క్రాంతి, తిరుపతి, రంజిత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అను దినం - జనం వాయిస్
https://www.viswasenavoice.com
# విశ్వసేన వాయిస్
VISWASENA VOICE TELUGU DAILY



## సినిమా పేజీ

# పృథ్వీరాజ్ సుకుమార్‌కు షాక్

### నోటీసులు జారీచేసిన ఆదాయపు పన్ను శాఖ



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05,** ఎల్ 2 ఎంపురాన్ సినిమా పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీనియర్ హీరో మోహన్ లాల్ ఈ కాంట్రావర్సీపై క్షమాపణలు చెప్పారు. అలాగే నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ తల్లి మల్లికా సుకుమారన్ సైతం ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. తాజాగా పృథ్వీరాజ్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసింది. మూడు చిత్రాలలో నటుడి పారితోషికం గురించి సమాచారం కోరుతూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. కదువ, జనగణమన, గోల్డ్ చిత్రాల పారితోషికానికి సంబంధించిన సమాచారం అందించాలని ఆ నోటీసులు పేర్కొంది. ఈ చిత్రాలకు నటుడు ఎటువంటి పారితోషికం తీసుకోలేదు. అయితే సహ నిర్మాతగా దాదాపు 40 కోట్లు సంపాదించాడని సమాచారం. ఈ పేరుతో వచ్చిన డబ్బుపై ఆదాయపు పన్ను శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది సహజమైన ప్రక్రియ అని ఆదాయపు పన్ను శాఖ వివరించింది. గత నెల 29న పృథ్వీరాజ్ కు ఇమెయిల్ ద్వారా నోటీసు అందింది. ఈ నెల 29వ తేదీలోపు నోటీసుకు వివరణ ఇవ్వాలని వారికి తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త గోకులం గోపాలన్ చెన్నై కార్యాలయం, నీలంకర నివాసంపై ఈడీ నిన్న దాడులు నిర్వహించింది. అలాగే కేరళ, తమిళనాడులోని ఐదు ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి. 14 గంటలపాటు ఈ తనిఖీలు జరిగాయని.. అర్ధరాత్రి పూర్తైనట్లు తెలుస్తోంది. నిన్న కోజికోడ్‌లో ఉన్న గోపాలన్‌ను సాయంత్రం చెన్నైకి పిలిపించి, అర్ధరాత్రి వరకు ప్రశ్నించారు. విచారణ అనంతరం పత్రాలు, రూ. 1.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను వివరంగా పరిశీలించి, మళ్లీ ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు షేర్ చేసిన





**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05,** అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.

# సింహానికి పాస్‌పోర్టు ఇచ్చిన రాజమౌళి



**విశ్వసేన వాయిస్, ఏప్రిల్ 05,** గత కొన్నిరోజులుగా షూటింగ్‌తో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు తాజాగా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కి వెళ్లాడు. రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని తిరిగిఇవ్వడంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు ప్రిన్స్. ఆర్‌ఆర్‌ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియాంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని లాక్కొని ఎటు వెళ్లకుండా చేసినట్లు ఒక వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వీడియో కూడా అప్పుడు పాపులర్‌గా మారింది. అయితే ఆ వీడియోకు తాజాగా కౌంటర్ ఇచ్చాడు మహేశ్ బాబు. నా పాస్‌పోర్ట్ నాకు వచ్చినట్లు ఒక వీడియోను విడుదల చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.